## అధ్యాయము 38

# యూదా మరియు తామారు

యూదా మరియు తామారు యొక్క కథ యోసేపు కథనములో ఒక ఉపనాట్యము. మొదటి దృష్టిలో, ఇది ఇక్కడ తగినదిగా కనిపించడం లేదు; అయితే, పితృస్వామ్య చరిత్రలో కథనమునకు ఇదే తగిన స్థలము. ఒకవేళ ఇది యోసేపు కథకు ముందు ఉండి ఉంటే, ఇది కాలానుక్రమంలో క్రమం నుండి తప్పించి వెలుపల ఉంటుంది. 37వ అధ్యాయములో, యూదా పెండ్లికాని వాడుగా ఇంటి వద్దనే ఉండి తన తండ్రి కొరకు పని చేసేవాడు, యాకోబు యొక్క కాపలా కాస్తూ మందకు కాపరిగా ఉన్నాడు. ఈ అధ్యాయంలో నమోదు చేయబడిన సమయానికి, ఇంటిని వదిలివెళ్లడానికి, భార్యను, మరియు తనతో తండ్రి యొక్క ముగ్గురు కుమారులను తీసుకువెళ్లడానికి యూదా పెద్దవాడు.

యూదా కథ డాంబికమైనది మరియు అనైతికమైనది, మరియు ఇది ఆదికాండములో ఎందుకు జతచేయబడినదో మనకు ఆశ్చర్యంగా ఉంటుంది. బైబిల్లో చాలా వ్యక్తుల వలె, దేవుడు మనకు యూదా లోపాలు చూసే విధంగా చేసి ఆయన దైవాకృతమైన హస్తము యొక్క క్రియలను తెలియపరచాడు. దేవుని శక్తి "బలహీనతయందు పరిపూర్ణమగుచున్నది" (2 కొరింథీయులకు 12:9). యాకోబు కుమారుల యొక్క కథలలో, దేవుని యొక్క దైవాకృతమైన పని వ్యక్తిత్వ వికాసం ఎలా కలిగిస్తుందో చూడవచ్చు. యోసేపు మరియు యూదా హృదయంలో మరియు జీవితంలో గొప్ప మార్పు చోటుచేసుకుంది. ఆదికాండము చివరలో జరిగిన దానిని పొగడాలి అంటే మనకు వారి కథల యొక్క మొదలు తెలియాలి.

### యూదా కనానీయురాలిని వివాహమాడుట

### మరియు వారి కుమారులు (38:1-5)

**1ఆ కాలమందు యూదా తన సహోదరులను విడిచి హీరా అను ఒక అదుల్లామీయునియొద్ద ఉండుటకు వెళ్లెను. 2అక్కడ షుయ అను ఒక కనానీయుని కుమార్తెను యూదా చూచి ఆమెను తీసికొని ఆమెతో పోయెను. 3ఆమె గర్భవతియై కుమారుని కనగా అతడు వానికి ఏరు అను పేరు పెట్టెను. 4ఆమె మరల గర్భవతియై**

**కుమారుని కని వానికి ఓనాను అను పేరు పెట్టెను. [5]ఆమె మరల గర్భవతియై కుమారుని కని వానికి షేలా అను పేరు పెట్టెను. ఆమె వీని కనినప్పుడు అతడు కజీబులోనుండెను.**

**వచనము 1.** యోసేపును ఐగుప్తుకు తీసుకువెళ్లిన తరువాత కొంతకాలానికి (37:36), **యూదా** తన తండ్రిని మరియు **సహోదరులను** విడచెను. ఆయన అదుల్లాముకు వెళ్లెను, అది హెబ్రోనుకు సుమారు పన్నెండు మైళ్లు వాయువ్యములో ఉంది. అక్కడ హీరా అను కనానీయుని యొద్ద ఉండెను, అతడు ఎవరో ఈ అధ్యాయంలో తప్ప తెలియదు.

**వచనము 2.** అతను అక్కడ నున్నప్పుడు, **యూదా షుయా అను ఒక కనానీయుని కుమార్తెను చూచెను** మరియు **ఆమెను** తన భార్యగా **తీసికొనెను.** "తీసికొని" לָקַח (*laqach*) అను హెబ్రీ క్రియాపదం నుండి వచ్చింది. ఇది "వివాహమునకు" సాధారణ పదం (4:19; 11:29; 24:67; 25:1). అయితే, "చూచి" మరియు "తీసికొని" రెండు పదములు కలిపి వాడినప్పుడు, అక్రమంగా తీసుకోవడం అనే శాబ్దార్థం కలిగి ఉంటుంది (3:6; 6:2; 12:15; 34:2; 2 సమూయేలు 11:2, 4). ఈ సంబంధం ప్రధానంగా భౌతిక కామాత్రుతపై ఆధారపడి ఉన్నదని సూచించవచ్చు.[1]

కనానీ స్త్రీతో యూదా వివాహం నేరుగా ఇస్సాకు కొరకు కనానీ భార్యను అబ్రాహాము నిషేదించడానికి విరుద్ధంగా ఉంది (24:3). యాకోబు కనానీ స్త్రీని చేసుకుంటాడేమో అని రిబ్కా మరియు ఇస్సాకు యొక్క వేదనను కూడా ఇది గుర్తు చేస్తుంది (27:46-28:1; 26:34, 35; 36:2). అయితే, తన కుమారుల కొరకు భార్యల గురించి యాకోబు చెప్పడం వాక్యములో ఏమీ చెప్పబడలేదు. దీనిని పరిహరించడానికి ఒక కారణం ఏంటంటే తన కుమారుల జీవితాలలో పితరుడు ప్రభావితం చూపలేదు. దీనా యొక్క బలత్కారము తరువాత, షెకెము పురుషుల యొక్క సంహారం, మరియు యోసేపును కోల్పోవడం వలన తన కుమారుల ప్రవర్తనపై యాకోబు నియంత్రణ తగ్గిపోయింది. స్పష్టంగా వారు తండ్రి యొక్క అనుమతిని మరియు దీవెనలను కోరుకోలేదు, మరియు ఈ విషయాలలో అతను ఉపదేశమునకు ఇచ్చుటకు ప్రయత్నించినప్పుడు వారు దానికి కొద్దిగా శ్రద్ధ చూపారు.

**వచనములు 3-5.** రచయిత "గర్భవతి" మరియు "కనుట" అను మాటలను పదే పదే ఉపయోగించుట యూదా భార్య వెంటవెంటనే ముగ్గురు కుమారులకు జన్మనిచ్చిన దానిని సూచిస్తుంది. **ఆమె గర్భవతియై కుమారుని కనగా** (యూదా) **వానికి ఏరు అని పేరు పెట్టెను అని మనం చదువుతాము** (38:3). అప్పుడు వాక్యము **ఆమె మరల గర్భవతియై కుమారుని కని వానికి ఓనాను అను పేరు పెట్టెను** అని చెప్తుంది (38:4). **ఆమె మరల గర్భవతియై కుమారుని కని వానికి షేలా అను పేరు పెట్టినప్పుడు,** వాక్యములో ఇలా జోడించబడింది **ఆమె వీని**

**కనినప్పుడు అతడు కజీబులో నుండెను** (38:5). కజీబు అక్జీబుకు ముందు పేరు కావచ్చు, అదుల్లాము పశ్చిమకు కొన్ని మైళ్ల దూరంలో ఉన్నది (యెహోషువ 15:44; మీకా 1:14).[2]

## ఇద్దరు భర్తలతో తామారు యొక్క దురదృష్టం (38:6-11)

**[6]యూదా తన జ్యేష్ఠకుమారుడైన ఏరునకు తామారు అను దానిని పెండ్లి చేసెను. [7]యూదా జ్యేష్ఠకుమారుడైన ఏరు యెహోవా దృష్టికి చెడ్డవాడు గనుక యెహోవా అతని చంపెను. [8]అప్పుడు యూదా ఓనానుతో – నీ అన్న భార్యయొద్దకు వెళ్లి మరిది ధర్మము జరిగించి నీ అన్నకు సంతానము కలుగజేయుమని చెప్పెను.**
**[9]ఓనాను ఆ సంతానము తనది కానేరదని యెరిగి ఆమెతో పోయినప్పుడు తన అన్నకు సంతానము కలుగజేయకుండునట్లుతన రేతస్సును నేలను విడిచెను.**
**[10]అతడు చేసినది యెహోవా దృష్టికి చెడ్డది గనుక ఆయన అతనికూడ చంపెను.**
**[11]అప్పుడు యూదా- ఇతడు కూడ ఇతని అన్నలవలె చనిపోవునేమో అనుకొని- నా కుమారుడైన షేలా పెద్దవాడగువరకు నీ తండ్రియింట విధవరాలుగా నుండుమని తన కోడలైన తామారుతో చెప్పెను. కాబట్టి తామారు వెళ్లి తన తండ్రి యింట నివసించెను.**

**వచనము 6. యూదా** తన తండ్రి యొక్క అనుమతి మరియు దీవెనలు లేకుండా భార్యను ఎన్నుకున్నప్పటికీ, తన కుమారునితో వేరే విధంగా వ్యవహరించాడు. తన **జ్యేష్ఠకుమారుడైన ఏరుకు** వివాహ సమయం వచ్చేసరికి, యూదా పెద్దలు కుదిర్చే వివాహమైన ప్రాచీన సాంప్రదాయమును పాటించి మరియు అతని కొరకు **భార్యను తెచ్చెను** (21:21; 24:3, 4; 34:4 చూడండి). ఆమె పేరు తామారు, కానీ ఈ కనానీయురాలైన అమ్మాయి యొక్క నేపథ్యం ఇవ్వబడలేదు.

**వచనము 7. ఏరు** తన క్రొత్త భర్త, **యెహోవా దృష్టికి చెడ్డవాడు;** మరియు అతని యొక్క ప్రత్యేక పాపములు చెప్పబడలేదు గానీ, **యెహోవా అతని చంపు నంత** తీవ్రమైనవి. "చెడు" అను పదము అంత కఠినంగా లేదు. ఈ సందర్భంలో, దేవుని ముందు తన దుర్మార్గం యొక్క లోతును గూర్చి చెప్పడానికి רַע (*ra'*) "దుష్టత్వం" (NIV; NRSV) అని సంబోధించబడలేదు.[3]

ఈ తీవ్రమైన శిక్ష దేవుని వ్యక్తిత్వంలో లోపమును తెలియజేస్తుందని కొంతమంది అంటారు. అయితే, వాక్యము దేవుడు మనలను నిర్మించువాడని నేర్పుతుంది: ఆయన జీవమిస్తాడు మరియు దానిని తీసుకునే అర్హత ఆయనకు ఉన్నది (యోబు 1:21). అందరూ పాపము చేసారు (రోమా 3:23), మరియు "పాపము వలన వచ్చు జీతం మరణము" (రోమా 6:23) గనుక అందరూ మరణమునకు పాత్రులు. దేవుడు దయగలవాడు గనుక చాలా మంది మానవులు

జీవించడానికి వదిలేస్తున్నాడు; ఎవడును నశింపవలెనని (శారీరకంగా లేదా ఆత్మీయంగా) యిచ్ఛయింపక అందరు మారుమనస్సు పొందవలెనని కోరుచున్నాడు" (2 పేతురు 3:9). మన ప్రియమైన పరలోకపు తండ్రి ఎప్పుడు కూడ ఒక వ్యక్తి నాశనమును కోరుకోడు, ఎందుకంటే, అందరూ అతని స్వరూపంలో చేయబడ్డారు. ఏరు శిక్షతో కూడిన పాపమును తరచూ చేయడానికి దేవుడు ఒప్పుకోడు. బహుశా, తన జీవితంలో దేవుడు సవరించుకునే గుణమును చూడలేదు, మరియు మారుమనస్సు పొందే బిందువును సైతం దాటేంతగా హృదయం పాపంతో కఠినమైనది.

కేవలం అరుదైన దుర్మార్గ పరిస్థితుల్లో దేవుడు వ్యక్తుల జీవితాలను తీసుకున్నాడు, మరియు ఈ సందర్భాల్లో తీవ్రమైన చర్య ఏంటంటే ఘోరమైన దుర్మార్గంలో నివసించే తీవ్రతను ఇతరులకు తెలియపరచడం.[4] ఏరు యొక్క చావు తగిన చావు మాత్రమే కాదు; అది తన సొంత పాపం పైఖరులను మరియు జీవనశైలిని గూర్చి తీవ్రంగా ఆలోచించవలసిన యూదా రెండవ కుమారుడైన ఓనాను కూడా వినియుండవలసిన పాఠం.

**వచనము 8. ఓనాను** మనస్సులో ఏమి జరిగినను, ఏరు మరణము దేవుని హెచ్చరికతో కూడినదని ఓనాను స్పష్టంగా మనస్సులో అనుకోలేదు. కథనము కొనసాగుతుండగా, **యూదా** అతనికి **నీ అన్న భార్యయొద్దకు వెళ్లి మరిది ధర్మము జరిగించి నీ అన్నకు సంతానము కలుగజేయుమని చెప్పెను.** అటువంటి ఆదేశం నేడు వింతగా ఉంటుంది; కానీ మోషే ధర్మశాస్త్రం ఇవ్వకముందు పశ్చిమ ఆసియాలో కొనసాగుతున్న లేవిరేట్[5] వివాహ చట్టంతో సమతుళముగా ఉన్నది. దీని ప్రకారం, పిల్లలులేని విధవరాలు తన బావను వివాహమాడాలి.[6] మోషే ధర్మశాస్త్రము ప్రకారం రెండవ వివాహం ఎందుకంటే మరణించిన భర్తకు ఒక వారసుని కనుటకు "తద్వారా అతని పేరు తుడిచివేయబడకుండునట్లు" (ద్వితీయోపదేశకాండము 25:6). ఇది ప్రాచీన వ్యవసాయ సమాజంలో చాలా ప్రాముఖ్యం ఎందుకంటే భూమి మరియు స్వాస్థ్యము వారసత్వంగా పురుషులకు వెళ్లేది మరియు పెద్ద కుమారుడికి తరచు తన తండ్రి ఆస్తిలో రెండింతలు వెళ్లేది. తామారు వలె, కుటుంబంలో స్త్రీలు మాత్రం తన భర్త ద్వారా వారసులు; అందుచేత, చట్టరీత్యా, తన బావ ద్వారా తనకు పుట్టిన కుమారుడు చనిపోయిన తన భర్తయైన ఏరు కుమారుడిగా పరిగణింపబడతాడు. తన స్వాస్థ్యం ఈ విధంగా సంరక్షింపబడడం మాత్రమే కాదు, గానీ అతని భార్య వృద్ధాప్యంలో భద్రత కొరకు భూమిని మరియు ఆస్తులు ఇవ్వబడతాయి.

**వచనము 9.** యూదా రెండవ కుమారుడు కూడ గుణంలేనివానిగా ప్రదర్శించబడ్డాడు. అతడు స్వార్థంగా అతని తండ్రి ఇచ్చిన మొదటి హెచ్చరికను అనుకూలపరచుకొని రెండవ దానికి అవిధేయత చూపాడు. అతని ప్రవర్తనకు గల కారణము స్పష్టంగా చెప్పబడింది: **ఓనాను ఆ సంతానము తనది కానేరదని యెరిగి ఆమెతో పోయినప్పుడు తన అన్నకు సంతానము కలుగజేయకుండునట్లు తన**

**రేతస్సునునేలను విడిచెను.** "పోయినప్పుడు"కు బదులుగా అనేక వెర్షన్లు హెబ్రీ పదమును אִם (*'im*) "ఎప్పుడైనా" అని అనువదించారు (NIV; NRSV; NJPSV; REB; NLT; ESV), ఓనాను చాలా సందర్భాల్లో తామారును కలిసాడు కానీ కలసిన ప్రతిసారి "తన రేతస్సును వృధా చేసాడు" మరియు చనిపోయిన తన అన్నకు సంతానము కలుగజేయడానికి తిరస్కరించాడు. ఓనాను తామరును హీనంగా ఒక లైంగిక పరంగా ఉపయోగింపబడే వస్తువుగా చట్ట పరంగా తన కామమును తీర్చేదానిగా చూసాడు. తన అన్న కుమారుడుగా పరిగణింపబడే వాడిని తనకు ఇవ్వాలని అనుకోలేదు. ఓనాను పాపం కొంతమంది చెప్పిన విధంగా కుటుంబ నియంత్రణ పద్ధతి కాదు. అతని పాపం తన వదిన కుమారుడైన జ్యేష్ఠకుమారునికి చెందవలసిన ఏరు ఆస్తిని ఆశించడం మరియు ఒక బావ గ తన బాధ్యతను నేరవేర్చకపోవడం.

**వచనము 10.** ఓనాను యొక్క అవమానకరమైన చర్యలు **యెహోవా దృష్టికి చెడ్డవిగా** ఉన్నవి. అతని స్వీయ సేవలు దేవుని చిత్తమును మరియు ప్రణాలికలను నేరుగా వ్యతిరేకించాయి. తన పెద్దన్న ఆకస్మిక మరణము ద్వార అతను ఏమీ నేర్చుకోలేదు, ఎందుకంటే అతడు బాధకములేని పాపంను చేద్దామనుకున్నాడు. అందుచేత, **దేవుడు అతనికూడ చంపెను.**

**వచనము 11. యూదా** తన యిద్దరి కుమారుల ఆకస్మిక మరణమును మరచాడు. యాకోబు సత్యమును మరియు నీతిని తన కుమారులకు నేర్పించడంలో విఫలమయ్యాడు; మరియు యూదా కూడ అదే పని చేసాడు కాబట్టి ఓనాను **తన కోడలైన తామారుతో** దురాచారం చేసాడు. ఆమె ఇద్దరిని కోల్పోయింది కాబట్టి యూదా ఆమెతో "**నా కుమారుడైన షేలా పెద్దవాడగువరకు నీ తండ్రియింట విధవరాలుగా నుండుమని**" చెప్పెను. తన చిన్న కుమారుడి ద్వార ఒక వారసుడను ఇచ్చే భవిష్యత్తును గూర్చిన నిరీక్షణను అతను వాగ్దానం చేస్తున్నాడు; కానీ ఆయన తనలో ఇలా **అనుకొన్నాడు, ఇతడు కూడ ఇతని అన్నలవలె చనిపోవునేమో.** ఒకవేళ షేలా చనిపోతే, యూదా వరస తుడిచివేయబడుతుంది. యూదా తన పెద్ద కుమారుల మరణమునకు గల కారణమును గ్రహించలేదు. వారిద్దరూ వారి దుష్టత్వమును బట్టి చనిపోయారు; కానీ తామారు ఏదో ఒక శాపం క్రింద ఉన్నట్లుగా అతడు ఆమెను బాధ్యురాలిగా ఎంచాడు.

యూదా మాటలు వ్యంగ్యంగా మరియు అసత్యంగా ఉన్న విషయం గ్రహించక, **తామారు** అతను చెప్పినట్లు చేసింది: ఆమె **తామారు వెళ్లి తన తండ్రి యింట నివసించెను** (లేవీయకాండము 22:13; రూతు 1:8). ఇలా చేయడం ద్వారా, యూదా ఆమెకు ఏ ఆర్ధిక సహాయం అందించకుండా ఉపశమనం పొందాడు.

## యూదా పాపము మరియు తామారు మోసము (38:12-23)

**12చాలా దినములైన తరువాత షూయ కుమార్తెయైన యూదా భార్య
చనిపోయెను. తరువాత యూదా దుఃఖనివారణ పొంది, అదుల్లామీయుడైన హీరా
అను తన స్నేహితునితో తిమ్నాతునకు తన గొర్రెల బొచ్చు కత్తిరించు వారియొద్దకు
వెళ్లెను. 13దాని మామ తన గొర్రెల బొచ్చు కత్తిరించుటకు తిమ్నాతునకు
వెళ్లుచున్నాడని తామారునకు తెలుపబడెను. 14అప్పుడు షేలా పెద్దవాడైనప్పటికి
తాను అతనికియ్యబడకుండుట చూచి తన వైధవ్యవస్త్రములను తీసివేసి,
ముసుకువేసికొని శరీరమంతయు కప్పుకొని, తిమ్నాతునకు పోవు
మార్గములోనుండు ఏనాయిము ద్వారమున కూర్చుండగా 15యూదా ఆమెను
చూచి, ఆమె తన ముఖము కప్పుకొనినందున వేశ్య అనుకొని 16ఆ మార్గమున
ఆమె దగ్గరకు బోయి, ఆమె తన కోడలని తెలియక-నీతో పోయెదను రమ్మని
చెప్పెను. అందుకామె-నీవు నాతో వచ్చినయెడల నాకేమి యిచ్చెదవని అడిగెను.
17అందుకతడు-నేను మందలోనుండి మేకపిల్లను పంపెదనని చెప్పినప్పుడు ఆమె-
అది పంపువరకు ఏమైన కుదువ పెట్టినయెడల సరే అని చెప్పెను. 18అతడు-నేను
నీయొద్ద ఏమి కుదువ పెట్టవలెనని అడిగినప్పుడు ఆమె-నీ ముద్రయు దాని
దారమును నీ చేతికర్రయునని చెప్పెను. అతడు వాటిని ఆమెకిచ్చి ఆమెతో
పోయెను; ఆమె అతనివలన గర్భవతియాయెను. 19అప్పుడామె లేచిపోయి తన
ముసుకు తీసివేసి తన వైధవ్యవస్త్రములను వేసికొనెను. 20తరువాత యూదా ఆ స్త్రీ
యొద్దనుండి ఆ కుదువను పుచ్చుకొనుటకు తన స్నేహితుడగు
అదుల్లామీయునిచేత మేకపిల్లను పంపినప్పుడు ఆమె అతనికి కనబడలేదు.
21కాబట్టి అతడు-మార్గమందు ఏనాయిము నొద్దనుండిన ఆ వేశ్య యెక్కడనున్నదని
ఆ చోటి మనుష్యులను అడుగగా వారు-ఇక్కడ వేశ్య యెవతెయు లేదని చెప్పిరి.
22కాబట్టి అతడు యూదా యొద్దకు తిరిగి వెళ్లి-ఆమె నాకు కనబడలేదు; మరియు ఆ
చోటి మనుష్యులు ఇక్కడికి వేశ్య యెవతెయు రాలేదని చెప్పిరని అనినప్పుడు
23యుదా-మనలను అపహాస్యము చేసెదరేమో; ఆమె వాటిని ఉంచుకొననిమ్ము;
ఇదిగో నేను ఈ మేకపిల్లను పంపితిని, ఆమె నీకు కనబడలేదు అనెను.**

**వచనము 12.** ఈ విభాగం ఖచ్చితంగా "చాలా దినములైన తరువాత" అని మొదలౌతుంది అంటే **చెప్పుకోదగ్గ కాలం** గడచిపోయింది. తన తండ్రి యింటికి తిరిగివచ్చిన తామారు యూదాకు తన చివరి కుమారుడైన షేలాను తనకు భర్తగా ఇవ్వడం ఇష్టం లేదని గ్రహించాడానికి తగినంత సమయం గతించింది. ఈ కాలంలో, **షూయ కుమార్తెయైన యూదా భార్య** కూడ **చనిపోయెను. దుఃఖ** సమయం ముగిసిన తరువాత, **యూదా** మరియు **అదుల్లామీయుడైన హీరా అను తన స్నేహితునితో** బెత్లేహేముకు పది మైళ్ల మరియు అదుల్లాముకు ఈశాన్యాన నాలుగు మైళ్లు దూరాననున్న తిమ్నాతునకు వెళ్లెను. అది వసంతకాలం, గొర్రెల

బొచ్చు కత్తిరించడం కొరకు ఆ ప్రాంత కాపరులు కూడుకున్నారు (31:19పై వ్యాఖ్యానం చూడండి); యూదా మంద యొక్క యజమాని గనుక, తన సేవకుల పనిని చూడడానికి అతడు అక్కడ ఉండడం ప్రాముఖ్యం. బొచ్చుకత్తిరించడం కష్టతరమైన పని, కానీ ముగింపులో పనివారు సంతోష పండుగను జరుపుకుంటారు (1 సమూయేలు 25:2-38; 2 సమూయేలు 13:23-29).

**వచనములు 13, 14.** తన **మామ తన గొర్రెల బొచ్చు కత్తిరించుటకు తిమ్నాతునకు వెళ్లుచున్నాడని** తామారునకు తెలుపబడెను. తామారుకు ఈ పరిస్థితి యొక్క అవగాహన ఏ విధంగా ఉంటుంది? యూదా గురించి ఆమె ఏమి తెలుసుకుని వుంటుంది? లైంగిక శోధనకు అతడు లొంగిపోతాడని ఆమెకు తెలుసు. ఎందుకంటే, తన భార్య మరణించి కొంతకాలం గడిచింది; ఎక్కువ ద్రాక్షారసం భక్షించే బొచ్చు కత్తిరించేటటువంటి పండుగలలో సాంప్రదాయ వేశ్యలు (38:21)[7] పురుషులకు అందుబాటులో ఉంటారని కూడ ఆమెకు తెలుసు. అందుచేత, తామారు **వైధవస్త్రములను తీసివేసి, ముసుకువేసికొని తన** గుర్తింపు కప్పిపుచ్చడానికి **శరీరమంతయు కప్పుకొనెను.**

స్త్రీలు ముసుగువేసుకొనే విధానం ప్రాంతాల వారీగా విభేదించేది మరియు పశ్చిమ ఆసియాలో సంవత్సరానికి మారేది. మధ్య అష్షూరు చట్ట ప్రకారం (సుమారు క్రీ.పూ. 1500-1200), స్వతంత్ర అష్షూరు పురుషుల కుమార్తెలు, భార్యలు, ఉంపుడుగత్తెలు వివాహమైన పవిత్ర వేశ్యలు కూడ జనుల మధ్య ముసుగువేసుకొనేవారు. అయితే, వివాహము కాని పవిత్ర వేశ్యలు మరియు సాధారణ వేశ్యలు మాత్రం ముసుగు వేసుకోకూడదు.[8] పితరుల కాలంలో కనానులోనున్న సంప్రదాయ పద్ధతులు ఏవో తెలియదుకానీ కనీసం కొంతమంది స్త్రీలు జనులమధ్య ముసుగు వేసుకోవాలి.[9] తామారు ముసుగువేసుకోవడానికి గల కారణం తనను వేశ్యగా చూపించుకోడానికి కాదుగానీ యూదాకు కనబడకుండ ఉండడానికి అని చెప్పబడింది.[10] అయితే, వచనము 15 వేరేవిధంగా సూచిస్తుంది. ఖచ్చితంగా తన మామ తనను గుర్తుపట్టకూడదు అనుకున్నది కాని ఖచ్చితంగా ఒక వేశ్యగా చూడబడింది. జరగబోయే సంఘటనలు చూపించునట్లుగా, యూదా ఆమె ప్రదర్శనను అలాగే అన్వయించాడు.

మొదట, గౌరవనీయమైన ఏ యువతీ కూడా కూర్చోని స్థలములో తామారు కూర్చుంది: **తిమ్నాతునకు పోవు మార్గములోనుండు ఏనాయిము ద్వారమున కూర్చుంది.** "ఏనాము ద్వారమునకు" బదులుగా కొన్ని వెర్షన్లలో "బహిరంగ ప్రదేశం" (KJV; NKJV) లేదా "రోడ్లు కలిసే స్థలం" (NEB; REB) అని ఉంది. **అయితే,** వాక్యములో స్థలము పేరు కూడా చెప్పబడింది అని ఎక్కువ అనువాదాలు NASBతో అంగీకరిస్తాయి. "ఏనాయిము" పాత నిబంధన గ్రంథంలో కేవలం ఈ సందర్భంలోనే కనబడుతుంది (38:14, 21), కానీ యెహోషువ 15:34లో చెప్పబడిన "ఏనాము"కు సమానంగా ఉన్నది. బొచ్చు కత్తిరించుటకు యూదా "ఏనాయిము ద్వారము గుండా" పోవును అని తామారు అనుకొనెను.

తామారు ఇత్తడి కార్యకలాపానికి కారణం ఏంటంటే, మూడవ కుమారుడైన **షేలా పెద్దవాడైనప్పటికి, తాను అతనికి భార్యగా ఇయ్యబడలేదు** (38:11 చూడండి). యూదా అన్యాయం చేసాడని ఆమెకు తెలుసు, మరియు ఏరు కుమారుడుగా పరిగణింపబడే (తన పేరును మరియు ఆస్తిని సంరక్షించే) కుమారుడ్ని కనడం కొరకు కేవలం తన మామను ఆకర్షించడమే మార్గం అనుకున్నది.

ఈ విధమైన సంబంధం ఈ నాటి పాఠకులకు వింతగా ఉన్నప్పటికీ, ఇది పశ్చిమ ఆసియాలో లేవిరాటే చట్ట ప్రకారం అనుమతించబడింది. మొదట ఈ బాధ్యత మరణించిన సోదరులకు వర్తిస్తుంది, "పెద్ద కుమారుడు మొదలుకొని చిన్న కుమారుడు వరకు"[11] లేదా మామ చూసిన ఎవరైనా సరే. అయితే, ఒకవేళ ఈ ఎంపికలన్నీ అందుబాటులో లేకపోతే, ఈ బాధ్యత ఇతర కుటుంబ సభ్యులకు వర్తిస్తుంది మామతో సహా.[12] అయితే, సాధారణ పరిస్థితుల్లో, అలాటి సంబంధం నిషేధం. వాస్తవంగా, మోషే ధర్మశాస్త్రం ప్రకారం ఒక పురుషుడుకు మరియు తన కోడలుకు మధ్య లైంగిక సంబంధం ఉంటే వారు మరణ శిక్షకు పాత్రులు (లేవీయకాండము 20:12).

**వచనములు 15, 16. యూదా ఆమెను చూసిన** వెంటనే **ఆమె తన ముఖము కప్పుకొనినందున వేశ్య అనుకొనెను. కేవలం** ఆమె అక్కడ కూర్చుంది కాబట్టే అతడు ఇలా ఊహించుకోలేదు గానీ ఆమె ముసుగుతో తన ముఖమును కప్పుకుంది. అందుచేత, **ఆమె దగ్గరకు బోయి, ఆమె తన కోడలని** తెలియక; వేరే సంభాషణ లేకుండా, వెంటనే ఆమెతో, **నీతో పోయెదను రమ్మని** చెప్పెను. ఆమె తిరిగి అతనిని ప్రశ్నించి: **నీవు నాతో వచ్చినయెడల నాకేమి యిచ్చెదవని అడిగెను?**

**వచనము 17.** యూదా (తన) **మందలోనుండి మేకపిల్లను పంపెదనని** చెప్పెను. ఒక పురుషుడు వేశ్యతో కొంతసమయం భౌతిక సంతృప్తి కలిగినందుకు ఇచ్చే ధర కంటే ఈ ధర చాలా ఎక్కువ. సామెతలు 6:26 యొక్క ఒక అవగాహన ఏంటంటే ఒక వేశ్య యొక్క సాధారణ ధర "ఒక రొట్టెతునక మాత్రమే" (ESV చూడండి). మేకపిల్ల విలువ యొక్క ఉదాహరణ విడిపోయిన సంబంధాలను చక్కపరచే ప్రయత్నంలో ఫిలిష్తీయ భార్యకు తెచ్చిన సంసోను కథలో స్పష్టమైంది (న్యాయాధిపతులు 15:1). తన ప్రతిపాదనకు యువతి తక్కువ ఖర్చుకే ఒప్పుకుందని యూదాకు తెలుసు; కానీ నచ్చేబేరం చేయడంలో యూదాకు ఆసక్తి లేదు, కాబట్టి ఆమెకు ఒక ఉదారమైన అవకాశం ఇచ్చాడు.

అతని వద్ద మేకపిల్లలేనందున అతను వెంటనే ఇవ్వలేకపోయెను, ఆమె **అది పంపువరకు ఏమైన కుదువ పెట్టెదవా?** అని అడిగెను. ఒక రుణగ్రహీతకు చెల్లించవలసిన వ్యక్తి చెల్లించవలసింది చెల్లించేవరకు "ఒక ప్రతిజ్ఞ ఇవ్వడం" సాధారణ విషయం (నిర్గమకాండము 22:26; ద్వితీయోపదేశకాండము 24:6, 10-13, 17; యోబు 22:6; 24:3, 9; ఆమోసు 2:8).

**వచనము 18.** యూదా **నీయొద్ద ఏమి కుదువ పెట్టవలెనని?** అడిగెను. తామారు, బహుశా ప్రశ్నను ముందుగానే గ్రహించి, వెంటనే స్పందించి, **నీ**

**ముద్రయు దాని దారమును నీ చేతికర్రయునని చెప్పెను.** యూదా తన సొంత మందతో పాటు పదార్థాలను కలిగిన వ్యక్తి అని మరియు అతని గుర్తింపుగా చెక్కబడిన ముద్ర ఉంటుందని ఆమెకు తెలుసు. పశ్చిమ ఆసియాలో పితరుల సమయం నాటి రెండు రకాల ముద్రలు బయటపడ్డవి. ఈ ముద్రలు లోహము లేదా రాతితో తయారు చేయబడినవి. ఒక రకం గుండ్రమైన ముద్ర, ఇది యజమానుని యొక్క మెడ చుట్టూ ఒక త్రాడులా ధరించేది. రెండవది ఒక అచ్చు ముద్ర, ఇది ఒక ఉంగరం భాగంగా చెక్కబడి ఉంది. రెండు రకాలు కూడ మృదువైన మట్టిలో ముద్రలు వేయడానికి ఉపయోగపడతాయి. ప్రతి ముద్ర దాని యజమానునికి అపూర్వంగా ఉంటుంది (41:42; నిర్గమకాండము 28:11; 1 రాజులు 21:8; ఎస్తేరు 3:10-12; యిర్మీయా 22:24). ఒక దుడ్డుకర్ర కాపరులకు ఆచరణాత్మక ఉపయోగాలను కలిగి ఉంటుంది, కానీ యూదా కర్ర మాత్రం అధికార చిహ్నంగా ఉంది మరియు నిస్సందేహంగా యజమానుని గురుతు కలిగియుంది (సంఖ్యాకాండము 17:2). సంశయం లేకుండా, యూదా తన ముద్రను, దారము మరియు చేతికర్రను తామరుకు ప్రతిజ్ఞగా **ఇచ్చి** మరియు **ఆమెతో పోయెను, మరియు ఆమె అతనివలన గర్భవతియాయెను.**

**వచనము 19.** తన మోసమును అమలుపరచడంలో విజయవంతమయ్యెను కాబట్టి, తామారు ఆ స్థలము విడిచి బహుశా తన తండ్రి యింటికి తిరిగి వెళ్లెను. తిమ్నాతు మార్గమున తనను చూసిన వారికి తన రహస్యమును బయలుపరచు, **ముసుగును** మరియు ఇతర దాపరికాలను తీయడానికి అది సరియైన స్థలము. ఆమె రహస్య కార్యము అయిన తరువాత, ఆమె **తన వైధవ్యవస్త్రములను వేసికొని** మిగతా మూడు నెలలు యేడ్చే విధవరాలు పాత్రను కొనసాగించింది.

**వచనము 20. యూదా** తాను **పతిజ్ఞ** చేసినదానిని విడిపించుటకు ఆత్రుత చెందెను ఎందుకంటె ఆ వస్తువులు అతనికి విలువైనవి. అందుచేత, అతడు **తన స్నేహితుడగు అదుల్లామీయునిచేత మేకపిల్లను పంపెను.** తన ప్రతిజ్ఞను తిరిగి తీసుకోడానికి హీరాను ఎందుకు పంపాడో వాక్యము స్పష్టం చేయలేదు (38:1, 12). బహుశా, ఒక ఇశ్రాయేలీయుడుగా, వేశ్యకు భర్తగా ఉన్నందున సిగ్గుపడ్డాడు. వాగ్దానము చేయబడిన ధర మేకపిల్ల చెల్లించేది, కానీ ఆమె ఎక్కడ కనిపించలేదు.

**వచనము 21.** యూదా వెళ్లమని హెచ్చరించిన ఆ **చోటి మనుష్యులను** హీరా ఈ విధంగా ప్రశ్నించెను, **మార్గమందు ఏనాయిము నొద్దనుండిన ఆ వేశ్య యెక్కడ నున్నది?** ఈ సందర్భంలో వాడబడిన పదము ప్రకారంగా, తామారు సాధారణ వేశ్య అని యూదా అనుకున్నాడు (זוֹנָה, *zonah*; 38:15); హీరా ప్రశ్న "ఆలయ వేశ్య స్థానం" గురించి మాట్లాడుతుంది (קְדֵשָׁה, *q*$^{e}$*dahesh*). కనానీయుల సంస్కృతిలో, సాధారణ వేశ్యతో లైంగిక సంబంధం కలిగియుండేకంటే ఆలయ వేశ్యలతో కలిగియుండడం గౌరవంగా ఉండేది. నైతిక ప్రశ్నకు సంబంధం లేకుండా ఆ పట్టణ మనుష్యులు, **ఇక్కడ వేశ్య యెవతెయు లేదని చెప్పిరి.**

**వచనము 22.** విఫలమైన ప్రయత్నం తరువాత, హీరా **యూదా యొద్దకు**

**తిరిగి వెళ్లి** మరియు **ఆమె నాకు కనబడలేదు** అని ఉత్తరమిచ్చెను. అక్కడ నున్న **మనుష్యులు** నాతో **ఇక్కడికి వేశ్య యెవతెయు రాలేదని చెప్పిరి అనెను.**

**వచనము 23.** దానితో, **యూదా** వెదకుటను ఆపివేయమని చెప్పి మరియు తన ముద్ర, దారము, మరియు చేతికర్ర ఆమె వద్దనే **ఉండనిమ్మని** చెప్పెను. ఒకవేళ అతడు ఆ పట్టణ ప్రజల మధ్య వెదకుటను కొనసాగిస్తే, ఒక యువతి తనను ఈ విధంగా మోసంచేయడానికి గల తన యొక్క వెర్రితనమును చూపిస్తుంది. తాను **అపహాస్యమునకు** (בּוּז, *buz*) పాత్రుడుకావాలని, అనగా ప్రాముఖ్యమైన వారు మరియు అహంకారులు ధిక్కారముతో తక్కువ చేసి చూసే వ్యక్తిగా ఉండాలని ఆశించలేదు (నెహెమ్యా 4:4; కీర్తనలు 123:3, 4). తన బాధ్యత నుండి విమోచించబడాలి అనుకొని హీరాతో **ఇదిగో నేను ఈ మేకపిల్లను పంపితిని, ఆమె నీకు కనబడలేదు అనెను.** ఈ నిర్లక్ష్యం తమారు మిగతా ప్రణాళికను కొనసాగించడానికి దారి తీసింది.

## యూదా ఒప్పుకోలు మరియు తామారు యొక్క విమోచనము

## (38:24-30)

**[24]రమారమి మూడునెలలైన తరువాత-నీ కోడలగు తామారు జారత్వము చేసెను; అంతేకాక ఆమె జారత్వమువలన గర్భవతియైనదని యూదాకు తెలుపబడెను. అప్పుడు యూదా-ఆమెను బయటికి తీసికొనిరండి, ఆమెను కాల్చి వేయవలెనని చెప్పెను. [25]ఆమెను బయటికి తీసికొని వచ్చినప్పుడు ఆమె తన మామయొద్దకు ఆ వస్తువులను పంపి-ఇవి యెవరివో ఆ మనుష్యునివలన నేను గర్భవతినైతిని. ఈ ముద్ర యీ దారము ఈ కర్ర యెవరివో దయచేసి గురుతుపట్టుమని చెప్పించెను. [26]యూదా వాటిని గురుతుపట్టి-నేను నా కుమారుడైన షేలాను ఆమెకు ఇయ్యలేదు గనుక ఆమె నాకంటె నీతిమంతురాలని చెప్పి మరి యెప్పుడును ఆమెను కూడలేదు. [27]ఆమె ప్రసవకాలమందు కవల వారు ఆమె గర్భమందుండిరి. [28]ఆమె ప్రసవించుచున్నప్పుడు ఒకడు తన చెయ్యి బయటికి చాచెను గనుక మంత్రసాని ఎర్రనూలు తీసి వాని చేతికి కట్టి-ఇతడు మొదట బయటికి వచ్చెనని చెప్పెను. [29]అతడు తన చెయ్యి వెనుకకు తీసినప్పుడు అతని సహోదరుడు బయటికి వచ్చెను. అప్పుడామె-నీవేల భేదించుకొని వచ్చితివనెను. అందుచేత అతనికి పెరెసు అను పేరు పెట్టబడెను. [30]తరువాత తన చేతిని తొగరుగల అతని సహోదరుడు బయటికి వచ్చెను. అతనికి జెరహు అను పేరు పెట్టబడెను.**

**వచనము 24. రమారమి మూడునెలలైన** తరువాత, తామారు స్వయంగా చూపిస్తున్నట్లు, ప్రతి ఒక్కరికీ ఆమె గర్భవతియని స్పష్టంగా తెలిసింది. ఎవరో

**యూదాతో నీ కోడలు జారత్వపు** కార్యకలాపాల్లో పాల్గొంది అని చెప్పారు. ఎవరైతే ఈ వార్తను యూదాకు చెప్పారో ఈమె కూడ **జారత్వమువలన గర్భవతియైనదని** అనుకొనియుండవచ్చు. అయితే, యూదా తన కోడలు జారత్వము ద్వార గర్భం ధరించిందన్న వార్తను నమ్మి, అతడు ఆమెపై న్యాయపరమైన చర్యలను నిర్ణయించాడు. యూదా తన కోడలికిచ్చిన వాగ్దానమును నెరవేర్చనప్పటికినీ, తామారు ఇప్పటికీ అతని మూడవ కుమారుడైన షేలాను వివాహం చేసుకోడానికి అంగీకరించబడి ఉంది. Levirate చట్ట ప్రకారం, తామారు షేలా కుమారునికి తల్లి కావాలి; అయితే, ఆమె అతనితో జీవించలేదు మరియు తిరస్కరించడానికి వీలులేని విధంగా ఇతర వ్యక్తి ద్వారా గర్భవతియాయెను. అందుచేత, యూదా ఆమెను ఒక ప్రధానమైన నేరస్తురాలిగా ప్రకటించాడు. ఆమెపై చట్టపరమైన అధికారం కలిగియున్న వ్యక్తిగా, **యూదా ఆమెను బయటికి తీసికొనిరండి, ఆమెను కాల్చి వేయవలెనని చెప్పెను.**[13]

**వచనము 25.** అయితే, **ఆమెను బయటికి తీసికొని వచ్చినప్పుడు**, తామారు **తన మామయొద్దకు** ఒక సందేశం పంపెను. ఈ సందేశం అనేక వస్తువులతో కూడియున్నది; మరియు ఇలా చెప్పబడింది, **ఆ వస్తువులు చెందిన మనుష్యునివలన నేను గర్భవతినైతిని.** తామారు విన్నపం ఇది: **ఈ ముద్ర** ["seal"; NIV] **యీ దారము ఈ కర్ర ఎవరివో దయచేసి గురుతుపట్టండి** తన మామకు వ్యతిరేకంగా నేరుగా నేరం మోపడానికి చాల జాగ్రత్తగా ఉన్నది. బదులుగా, స్పష్టమైన నిర్ధారణను తెలిసుకోడానికి అతనిని అనుమతించింది.

**వచనము 26.** ఆమెకు ప్రతిజ్ఞగా ఇచ్చిన వస్తువులను **యూదా గురుతుపట్టి,** తన నేరమును ఒప్పుకొని మరియు విషాద అన్యాయం నుండి తప్పించుకొనెను. **నేను నా కుమారుడైన షేలాను ఆమెకు ఇయ్యలేదు గనుక ఆమె నాకంటె నీతిమంతురాలని చెప్పి** ఒప్పుకొనెను. ఈ ప్రకరణమును నమోదు చేయడం ద్వారా ప్రేరిత రచయిత తామారు యొక్క మోసమును మరియు అనైతిక ప్రవర్తనను గూర్చి రాజీపడడం లేదు. అయితే, levirate వివాహం ప్రకారం ఆమె యొక్క అభిప్రాయాలు అనుగుణ్యమైనవిగా స్పష్టమౌతుంది. పూర్తి విరుద్ధంగా, యూదా షేలాను ఆమెకు భర్తగా ఇవ్వడానికి నిరాకరించడం ద్వారా ఆ సమయంలో వారి చట్టం నుండి తప్పించుకునేందుకు ప్రయత్నిస్తున్నాడు. తన తప్పును గ్రహించి, యూదా తన చర్యలకు బాధ్యుడుగా నున్నాడు; మరియు **మరి యెప్పుడును ఆమెను కూడలేదు** (లైంగికంగా).

**వచనములు 27-29.** తామారు **కవలల** జననము (38:27) రిబ్కా ద్వారా ఏశావు మరియు యాకోబు జననమును పోలియున్నది (25:22-26). రెండు సందర్భాలలో, కవలలు పోటీపడుతున్నారు, ప్రతిఒక్కడు జ్యేష్ఠుడగునట్లు ప్రయాసపడుచుండెను. రెండు పరిస్థితుల్లో, పెద్దవాడు రెండవ స్థానంలో ఉంటున్నాడు. నమోదు చేయబడింది ఇలా చెప్తుంది (తామారు) **ప్రసవించుచున్నప్పుడు ఒకడు [బిడ్డ] తన చెయ్యి బయటికి చాచెను గనుక**

**మంత్రసాని** గ్రహించి **ఎర్రనూలు తీసి వాని చేతికి కట్టి**, మరియు ఇలా చెప్పెను- **ఇతడు మొదట బయటికి వచ్చెనని చెప్పెను** (38:28). ఈ సంఘటన వల్ల, అతడు సాంకేతికంగా మొదట కుమారుడుగా భావించబడ్డాడు. అందరి ఆశ్చర్యానికి, గర్భంలో **అతడు తన చెయ్యి వెనుకకు తీసినప్పుడు, అతని సహోదరుడు** అతనికంటే ముందు **బయటికి వచ్చెను** (38:29). **నీవేల భేదించుకొని వచ్చితివనని!** మంత్రసాని కేకలువేసెను. ఈ ఆసాధారణ జననం తన పేరుకు సందర్భంగా మారింది: **పెరెసు,** అర్థం "పగులగొట్టి" లేదా "చీల్చుకొని."

**వచనము 30. తరువాత తన** [ఇంకా] **చేతిని తొగరుగల అతని సహోదరుడు బయటికి వచ్చెను.** ఈ కవలకు **జెరహు అను పేరు పెట్టబడెను** దీని అర్థం "ప్రకాశవంతం" బహుశా తన తల్లిదండ్రులకు తన జననం పైనున్న అంచనాల ద్వార ఈ పేరు కలిగి యుండవచ్చు. భవిష్యత్తులో ఏమి జరగబోతుందో యూదాకు మరియు తామారుకు తెలియదు. యెహోషువ 7:1 ప్రకారం, జెరహు అకాను యొక్క పూర్వీకుడు, పెరెసు యొక్క వంశం రాజుయైన దావీదు మరియు చివరకు యేసు క్రీస్తుకు దారితీసింది (రూతు 4:18-22; మత్తయి 1:1-17).

## అన్వయము

### "పితరుల దోషము" (అధ్యాయము 38)

యాకోబు మరియు తన కుటుంబ కథ దేవుడు పితరుల తరాలలో గల అధర్మమును ఎలా తెలుసుకున్నాడో వర్ణించబడింది. దేవుడు ఇశ్రాయేలీయులతో మూడు నాలుగు తరముల వరకు తండ్రుల దోషమును కుమారుల మీదికిని కుమారుల కుమారుల మీదికిని రప్పించునని సీనాయి కొండపై చెప్పినప్పుడు (నిర్గమకాండము 34:7), పూర్వీకులు చేసిన వ్యక్తిగత పాపములకు గాని లేదా వారికి ఇష్టమొచ్చినట్లుగా చేసిన పాపము అని కాదు ఇక్కడ అర్థం. అలాటి శిక్ష ఎవనిపాపము నిమిత్తము వాడే మరణ శిక్ష నొందును అను ద్వితీయోపదేశకాండము 24:16లో చెప్పిన విరుద్ధంగా ఉంటుంది. అయితే, వైఖరిలో మరియు జీవనశైలిలో తండ్రి[14] పాపము తరాలపై ప్రభావితం చేస్తుందని దేవుడు యొక్క అభిప్రాయం. పరిణామాలు చాలా కాలం కొనసాగవచ్చు, మరియు తల్లిదండ్రులను బట్టి ప్రభావితమైన పిల్లలు వారి యౌవనకాలంలో చేసిన పాపములు పునరావృతం కావచ్చు. ఒక సరస్సులోనికి ఒక రాయిని విసిరినట్టు, పాపం దాని మూలం నుండి చాల దూరం అన్ని దిశల్లో విస్తరించి అలల ప్రభావం కలిగి యుంటుంది. దేవుడు తమ ప్రజల దోషములను తమ కుమారులపై మరియు కుమారుల కుమారులపై రప్పించును అన్నది నాశనము చేయుటకు కాదు. వ్యతిరేకంగా, పాపమునకు పరిణామాలు కలవని చూపించుటకు. శోధనలు మరియు కష్టాలు అనుభవించే వారు వారి యొక్క నిరాశ అనుభవాల నుండి

నేర్చుకొని మరియు ప్రపంచ విమోచన ప్రణాళికలో దేవుడు వారిని దీవించి వాడుకుంటాడను వ్యక్తిత్వమును పెంపొందించుకోవాలని దేవుని ఆశ.

*యాకోబు మరియు అతని కుమారులు.* కొనసాగుతున్న పాప ప్రభావంను గూర్చిన సత్యం సమతుల్యతలేని యింటిలో పెరిగిన యాకోబులో కనిపిస్తుంది. ఆయన తన తల్లి యొక్క ముద్దుల కుమారుడు మరియు ఏశావు తన తండ్రి యొక్క ముద్దుల కుమారుడు. ఏశావు యొక్క జన్మహక్కును (25:27-34) మరియు ఇస్సాకు మరణ పడక దీవెనలను (27:1-40) పొందుకోవడానికి ఇది తన తండ్రిని మరియు సోదరుడును మోసం చేయడానికి దారి తీసింది. బదులుగా యాకోబు ఇంటిలో నలుగురు భార్యలను మరియు పదమూడు మంది పిల్లలు స్థానం మరియు గుర్తింపు కొరకు పోరాడుతున్నారు (29:21-30:24). యాకోబు కుమారులు షెకెము పురుషులను హత్య చేసినప్పుడు మరియు దీనా పై అత్యాచారంను బట్టి నగరాన్ని కొల్లగొట్టినప్పుడు, వారు మంచి చెడుల విచక్షణ జ్ఞానంను గూర్చిన అవగాహనను ప్రదర్శించారు. యాకోబు వారిపై నియంత్రణ కోల్పోయాడు (34:1-31). ఈ సత్యము యాకోబు ఉంపుడుగత్తెయైన బిల్హాతో లైంగిక సంబంధం కలిగి తన తండ్రిని అవమానపరచిన రూబేను పాపం ద్వార నిర్ధారించబడింది (35:22). ఈ ద్రోహమైన పని చేసిన వెంటనే తన తండ్రి ఏ శిక్షను మరియు గద్దింపును కూడ పలుకలేదు. యాకోబు కుమారులు స్పష్టంగా వారి క్రూరమైన లేదా అనైతిక చర్యల కొరకు ఏ పరిణామాలకు గురవ్వరని అనుకున్నారు; శిక్ష వారి యొక్క బలహీనమైన మరియు నిష్క్రియాత్మక తండ్రి విధించినది కాదు.

వారి దోషము యొక్క తీవ్రత వారి సోదరుడైన యోసేపును బానిసత్వములోకి అమ్మివేసిన క్రూరమైన వారుగా విశదపరచబడ్డారు. వారి యొక్క దుర్మార్గము వారు తమ తండ్రిని మోసగించి యోసేపు యొక్క రక్తముతో నిండిన వస్త్రమును చూపించి యాకోబు యొక్క ప్రియతమ కుమారుడు అడవి మృగముల ద్వారా ముక్కలు చేయబడ్డాడని చూపించుచు ఆయన హృదయమును విరచిన వారి అహంకార మార్గములో వ్యక్తపరచబడింది (37:18-36). యాకోబు తనపైనే వేదనను కొనితెచ్చుకున్నాడు ఎందుకంటే దేవుని మార్గదర్శంను కోరుకోకుండా నిర్లక్ష్యం చేసాడు (33:17-19). సంవత్సరాలుగా, విగ్రహారాధన వల్ల వచ్చే ఆధ్యాత్మిక ప్రమాదాల గురించి తన కుటుంబంకు బోధించడంలో విఫలమయ్యాడు (31:19, 34, 35). చివరిగా, దేవుడు అతనిని బేతేలుకు వెళ్లి మరియు తన వద్దనున్న వారితో అన్యదేవతలను పారవేయుమని ఆజ్ఞాపించెను (35:1-4). దేవుడు తన కృపద్వారా యాకోబుతో మరియు అతని కుమారులతో పని చేయడం కొనసాగించాడు; కానీ, వారి పాపముల యొక్క ప్రభావాలను రాబోయే సంవత్సరాల వరకు దేవుడు యోసేపు ద్వారా దైవాకృతమైన పనులను విశదపరచే వరకు అనుభవిస్తారు (45:1-50:26).

*యూదా మరియు అతని కుమారులు.* అధ్యాయము 38 కనాను ప్రదేశంలో

దేవుని ప్రజలు వారి విగ్రహారాధనతో మరియు అనైతికతతో ఉండుట ఎంత ప్రమాదకరమో తెలియజేస్తుంది. అబ్రాహాము సంతానం ఎల్లప్పుడు వారి అన్యమత విశ్వాస వ్యవస్థలను మరియు జీవనశైలిని అవలంభించడానికి ఉశికొల్పబడుతున్నారు. యాకోబు తన కుమారులకు కావలసిన శిక్షణను అందించలేనందువల్ల, వారి చుట్టూనున్న వాటికి పడిపోతున్నారని ఆశ్చర్యపడనవసరము లేదు.

దీనికి ప్రారంభ ఉదాహరణ తన సోదరుల నుండి వెళ్లిపోయిన యూదాలో చూడవచ్చు. విడిచిపెట్టుట అనునది వారి తండ్రియైన యాకోబుకు విధేయుడై యుండవలసియున్న పెద్దన్నయైన రూబేనుకు లోబడి యుండడానికి ఇష్టపడలేదని సూచిస్తుంది. ఒక తలబిరుసు యువకుడిగా, అతను స్పష్టంగా తన కుటుంబ అడ్డులేకుండా తన సంకల్పం నెరవేర్చాలనుకున్నాడు.

యూదా అదుల్లామీయుడైన హీరాతో దర్శించినప్పుడు, అతడు షూయ కనానీ కుమార్తెయైన ఒక ఆకర్షణీయమైన యువతిని చూసాడు. ఒక అనాలోచిత వ్యక్తి వలె, తన విశ్వాసం గురించి మరియు నీతి గురించి ఎటువంటి విచారణ చేయలేదు; కేవలం "ఆమెను తీసుకొని ఆమెతో పోయెను" (38:2; "వివాహమాడెను"; NJPSV). ఇక్కడ పదజాలం యొక్క అర్థం తన తల్లిదండ్రుల లేదా తన సొంత అనుమతిని కోరుకోలేదు. తన పిల్లలకు తల్లిగా ఉండే ఆ స్త్రీ యొక్క ఎన్నికను బట్టి దేవుడు లేదా తల్లిదండ్రులు ఏమనుకుంటున్నారో అని ఆలోచించలేదు.

యూదా ఒక ఉదాహరణగా ఉన్నాడు మరియు తప్పు కారణాల కోసం పెళ్లి చేసుకొనే ప్రజలకు హెచ్చరిక: అంతరంగంగా దేవుని పై విశ్వాసం కలిగి మరియు మంచి ప్రవర్తన కలిగియున్నదానికి బాహ్య స్వరూపమైన అందం ఒక పేద ప్రత్యామ్నాయముగా ఉన్నది. ఇస్సాకును కనానీ భార్యను ఎంచుకోవడాన్ని అబ్రాహాము నిరోధించడానికి ప్రయత్నించిన విషయం యూదాకు తెలిసే యుండవచ్చు (24:1-7). తన తండ్రియైన యాకోబు స్థానిక కనానీయుల స్త్రీని వివాహమాడే అవకాశమును బట్టి రెబ్కా మరియు ఇస్సాకు బాధపడ్డారు (27:46-28:2). తాను ఎంచుకున్న మార్గంలో ఏ ఒక్కటీ కూడ యూదాను మార్చలేదు. అతడు కనీసం అతని యొక్క జీవిత ప్రారంభ భాగంలో, తన తండ్రి యొక్క తప్పులను చూపుట ద్వార నేర్చుకోవడంలో విఫలమైయ్యాడు.

అనేక యువకులు క్రింది భ్రాంతిని అంగీకరించారు: "ఒకవేళ నేను నన్ను ప్రేమించి మరియు ఆహ్వానించే భార్య (లేదా భర్త)ను కనుగొంటే, అప్పుడు నా కష్టాలన్నీ తీరిపోతవి." అనేక మానవ సమస్యలు లోపల నుండు స్వార్థ వైఖరులు మరియు పాపాత్మకమైన కోరికలలో పాతుకుపోయిన విషయంను వారు ఎదుర్కోరు (మార్కు 7:21-23). భర్త, భార్య, పిల్లలు, లేదా స్నేహితుడు అతికించేవిగా లేని విధంగా లోపలి పాపలు వ్యక్తపరచబడినవి. యూదా స్పష్టంగా తన తండ్రిని, తల్లిని, సోదరులను, మరియు కుటుంబమును

విడిచిపెట్టాలనుకున్నాడు. కనానీయులను దర్శించడానికి వెళ్లాడు; మరియు అతడు వారి కుమార్తెలలో ఒకామె ఆకర్షించినప్పుడు, ఆమెను వివాహమాడెను.

ఈ క్రొత్త సంబంధం తన సమస్యలను పరిష్కరించలేదు, కానీ వారిని కలిపాడు. వెంటవెంటనే, అతడు మరియు అతని భార్యకు ముగ్గురు పిల్లలు కలిగిరి. ఆత్మీయ మరియు నైతిక మార్గదర్శకం లేకుండా, ఈ అబ్బాయిలు కొన్ని విషయాలలో వారి తల్లిదండ్రుల వలె ఉండాలని పెరిగారు. ఈ విధంగా, వారి తల్లి (కనానీ అన్యురాలు) మరియు తండ్రి (యెహోవాను యందు నామమాత్రపు విశ్వాసం) యొక్క పాపములు వారి కుమారులను సందర్శించాయి. అన్నీ పాపములకు తల్లిదండ్రులే కారణమని చెప్పలేము; ప్రతి వ్యక్తి అతని లేదా ఆమె సొంత పనులకు వారే బాధ్యులు (యెహేజ్కేలు 18:4, 20; రోమా 6:23). మరోవైపు, దేవుని ప్రేమించాలని మరియు ఆత్మీయ మరియు నైతిక నీతిపై విధేయత చూపాలని పిల్లలకు బోధించకపోతే, వారు సాధారణంగా పాపపు వాతావరణంను అనుసరిస్తారు. ప్రపంచ మార్గము "సరియైనదిగా కనబడుతుంది," కానీ తుదకు అది "మరణమునకు దారితీయును" (సామెతలు 14:12).

ఆత్మీయ శూన్యంలో ఎదుగుతున్న ప్రభావం స్పష్టం చేయబడింది. యూదా యొక్క జ్యేష్ఠ కుమారుడు చాల చెడ్డవాడు గనుక "యెహోవా అతని చంపెను" (38:7). దేవుని ఉగ్రతకు దారితీసిన తాను చేసిన పాపములు వాక్యములో స్పష్టముగా చెప్పబడలేదు, కానీ వారు దేనికి కిరాతకంగా యుండియుంటాడు కాబట్టి ఆయనను దేవుడు చంపెను. యూదా రెండవ కుమారుడైన ఓనానుకు ఇవ్వబడిన తామారును పిల్లలు లేని విధవరాలిగా వదలి వేసాడు. ఒక అన్నయ్య యొక్క అకాల మరణం ఓనాను తన సొంత జీవితంను పరిశీలించుకోవడానికి కారణమయ్యిందిగా యున్నది; అయితే, దాని నుండి అతడు ఏమీ నేర్చుకోలేదు. ఓనాను కూడ జీవితంలో చెడ్డ మార్గమును మరియు స్వార్థ మార్గాములో నడచెను.

Levirate చట్టం ప్రకారము ఓనాను తన అన్న యొక్క పేరును కాపాడాలని అనుకోలేదు. ఈ అహంకార, స్వార్థపూరిత సోదరుడు కామ వాంఛను తీర్చుకొనుటకు తామారును ఉపయోగించుకొనెను; కానీ ఏరుకు కుమారుడుగా లెక్కించబడే పిల్లలకు జన్మనివ్వడానికి గర్భం ధరించకుండా అతడు ఆమెను నిరోధించెను. తన అత్యాశలో, తన తండ్రి స్వాస్థ్యమును తామారు కుమారుడుతో పంచుకోవడానికి ఓనాను ఇష్టపడలేదు. అతని ప్రవర్తన దేవుడ్ని బహుగా నొప్పించెను మరియు ఆయన ఓనానును కూడ చంపెను.

ఈ ప్రకరణము, మరణము అంతిమ విషాదమని ఆలోచించే విశ్వాస సంబంధులను ఇబ్బంది పరచును. ప్రేమామయుడైన దేవుడు, పాపులను మరణమునకు ఎలా అప్పగించాడో వారికి అర్థం కాదు. ఐతే బైబిలు, దేవుడైన మన సృష్టికర్తకు, జీవమునిచ్చె మరియు తీసుకునే హక్కు వున్నదని-బోధిస్తుంది (యోబు 1:21). కొందరి వాదనలకు విరుద్ధంగా, మానవునికి తన జీవితముపై

సంపూర్ణ హక్కు లేదు. “అందరును పాపము చేసి దేవుడనుగ్రహించు మహిమను పొందలేక పోవుచున్నారు.” మరియు “ఏలయనగా, పాపము వలన వచ్చు జీతం మరణము” (రోమా 3:23, 6:23). మరణకరమైన పరిస్థితులలో కూడా, దేవుడు తన కృప చేత చాలా వరకు మానవ జాతిని జీవించి ఉండేలా చేస్తున్నాడు. మరణము హింస, వ్యాధి లేక వృద్ధ్యాప్యము కారణంగా వచ్చిన, ఆదాము వారసులుగా వచ్చిన మనుషులందరూ ఖచ్చితంగా మరణిస్తారు మరియు వారి శరీరములు దుమ్ములో కలిసిపోతాయి (2:7; 3:19; ప్రసంగి 12:7; రోమా. 5:12). కొన్ని సందర్భాల్లో, పాపులను శిక్షించడానికి, ఎలా అయితే ఏరు మరియు ఓనాను, తర్వాత నాదాబు మరియు అబీహు విషయంలో చేసాడో అలా దేవుడు జోక్యం చేసుకున్నాడు (లేవి 10:1-3). జల ప్రళయము వద్ద, దేవుడు మానవుని నిరంతర దుర్మార్గము మరియు హింస వలన, సమస్త మానవ జాతిని వాస్తవముగా నాశనము చేసెను (6:5-13 చూడుము).

జలప్రళయము తర్వాత, చెడ్డవారికి తాత్కాలికముగా తీర్పు ఇవ్వడానికి, తన పరికరములుగా కొందరిని దేవుడు నియమించెను (9:6). అప్పటి నుండి మొదలుకొని, చెడ్డ పనులు చేసేవారిని చంపడానికి ఆయన చాలా అరుదుగా జోక్యంచేసుకొనెను. ఎక్కడైతే ఘోరమైన పాపము చేయబడి, మరణ శిక్ష అవసరమో, అలాగే పాపములో కొనసాగకుండా శిక్ష నుండి మినహాయింపు ఇస్తూ, ప్రజలకు కొన్ని సందర్భాలలో ఇలా చేసెను. ఇది చెడ్డ దేశములు (నిర్గమ. 12:29, 30; 14:23-28, యెహోషువ 10:10, 11) మరియు తిరుగుబాటు చేసే దేవుని పిల్లలు (సంఖ్యా. 14:36, 37, 16:25-35; 2 సమూయేలు 6:7; అపో. 5:1-11) విషయంలో సత్యము. దేవుని క్రియలు, ”ఆయన నిజముగా పక్షపాతి కాడని“ ప్రపంచానికి ప్రదర్శించాయి (అపో. 10:34; KJV). ఆయన, మరణ శిక్షనే బలవంతంగా అమలు చేసేవాడు కాదు కానీ, ”. . . ఎవడును నశియింపవలెనని యిచ్ఛయింపక, అందరు మారుమనస్సు పొందవలెనని కోరుచు, మీ యెడల దీర్ఘశాంతముగలవాడైయుండెను” (2 పేతురు 3:9).

పైన చెప్పబడిన వాక్యములను దృష్టిలో వుంచుకొని, దేవుడు తనకనుగుణంగా, అన్యాయముగా మరణశిక్షను చెడ్డవారిపై ప్రయోగించుచున్నాడని ప్రజలు ఆలోచించకూడదు. దేవుడు తన తీర్పును చెడ్డ నగరములైన సొదొమ మరియు గొమొఱ్ఱాలపై ఇచ్చినప్పుడు, అబ్రాహాము, ఇస్సాకు మరియు యాకోబు కూడా ఖచ్చితముగా ఈ అనుభవములోనికి వెళ్లెను. యూదా, ఏరు మరియు ఓనానుల మరణము ప్రమాదవశాత్తు, అన్యాయంగా లేకపోతే తామారు తప్పిదము వలన జరిగెనని ఎలా ఆలోచిస్తాడు? వాళ్లు అంత చెడ్డ వారిగా మారారని తెలిసి కూడా అంత అజాగ్రత్తతో ఎలా వుంటాడు? తన కుమారులు చేసిన పాపములు కాదనే ఆలోచనా? లేకపోతే అలాంటివి చూడడాన్ని తిరస్కరించే ఒక తండ్రా?

ఆదికాండము యొక్క పరిగణన, యూదా మరియు అతని సహోదరులు

నైతిక అంధత్వాన్ని చాలా ముందుగానే అభివృద్ధి చేసుకొన్నారని సూచిస్తుంది. వారు తన తండ్రి, వారి తాతయైన ఇస్సాకుకు మరియు వారి మామయైన ఏశావుకు వ్యతిరేకముగా చేసిన పాపములను విని, ప్రభావితం చేయబడి వుంటారు. అంతేకాకుండా, వారి తండ్రికి మరియు లాబానుకు మధ్యవున్న కలహాలు, కపటములును వారు ఎరిగియుందురు. ఎలా అయితే, షెకెము మీద మరియు యోసేపును బానిసత్వములోనికి అమ్మి ప్రతికారము తీర్చుకున్నారో, అలాగే తమ సొంత పాపములను సమర్ధించుకొనే ధోరణిని, యూదా మరియు అతని సహోదరులు అలవర్చుకున్నారు. హేతుబద్ధీకరణ చేయబడిన చాలా సంవత్సరముల తర్వాత, తన కుమారులు ఇద్దరు చనిపోయినప్పుడు, యూదా ఆలాగు చేసెను. తన కుమారులిద్దరూ వారు చేసిన పాపములవల్ల మరణించారన్న సత్యమును అంగీకరించకుండా, అందును బట్టి తామారును నిందించెను. ఆమె శపింపబడినదా? అని అతడు భయపడెను. అందువలన, అతడు ఆమెకు అబద్ధము చెప్పి, ఏదో ఒకరోజు షేలాతో కుమారుని కందువనే ఆశతో ఆమెను ఇంటికి పంపెను (38:11). యూదా ఈ వాగ్దానమును గౌరవించుటకు ఉద్దేశము కలిగిలేడు మరియు అది యెన్నటికీ ఫలించలేదు.

*యూదా మరియు అతని కోడలు.* యూదా జీవితంలో తన ఇద్దరు కుమారులు చనిపోయి కొద్ది కాలము గడచిన తర్వాత, తదుపరి విషాద సంఘటన తన భార్యను కోల్పోవటం . ఈ సమయానికి తామారు, యూదా షేలాను తనకు భర్తగా ఇవ్వబోడని తెలుసుకుంది. అందువలన ఆమె ఒక ధైర్యమైన ప్రణాళిక కనిపెట్టింది. యూదా తిమ్నాతుకు, గొర్రె బొచ్చు కత్తిరించుటకు వెళ్లినపుడు, యూదా ఆ మార్గమునే పోవునని, తామారు వేశ్యవలె వస్త్రములు ధరించి, నగర ద్వారము నొద్ద కూర్చుండెను .

తామారు ముందుగా ఊహించినట్లు, యూదా ఆమెను వేశ్యగా భావించి ఆమెను ప్రతిపాదించెను. దానికి చెల్లింపుగా అతడు, తన ముద్రను, దారమును, మరియు చేతి కఱ్ఱను ఆమె వద్ద కుదువపెట్టెను. అతడు తన కోడలితో శారీరక సంభందము కలిగి ఉండడమువలన ఆమె గర్భము ధరించెను. మరియు అతడు తన మార్గమున వెళ్లిపోయెను. యూదా ఎప్పుడైతే తన కుదువపెట్టిన వస్తువులను తిరిగి చేజిక్కించుకోవాలని తన స్నేహితుని పంపెనో, వేశ్యగా చెప్పబడిన ఆమెను కనుగొనలేకపోయాడు. అప్పుడు, మూడు నెలలైన తర్వాత, తామారు జారత్వము వలన గర్భవతి అయినదని యూదాకు సమాచారము అందెను. ముందుగా అతడు ఆమెను కాల్చివేయాలని ఆదేశించెను: కాని ఎప్పుడైతే ఆమె కుదువపెట్టిన వస్తువులైన, అతని ముద్ర, దారము మరియు చేతి కఱ్ఱను అతని ముందు వుంచినదో, తన స్వపాపములను బట్టి దోషిగా నిలచెను. అతడు ఒక గొప్ప ప్రకటన చేసెను, "నేను నా కుమారుడైన షేలాను ఆమెకు ఇయ్యలేదు గనుక, ఆమె నాకంటే నీతిమంతురాలని చెప్పెను" (38:26).

ఈ ప్రకటన, తామారు పాపము ఎరుగని, లేక దేవుని ఎదుట, తనను తను

సమర్ధించుకొనే నీతిమంతురాలని కాదు; కానీ ఆమె ఏదైతే చేసిందో అది పాపముతో నిండియున్నది. ఇక్కడ ఆలోచన ఏమనగా, యూదా మరియు తామారు ఇద్దరు పాపముచేయగా, యూదా యొక్క పాపము తామారు పాపముకంటే ఎక్కువగా ఉండెను. కొందరు గ్రంథ వ్యాఖ్యాతలు, ఈ వాఖ్యానమును తిరస్కరించుచున్నారు ఎందుకంటే, ఏ పాపమును మరియొక పాపముకంటే ఎక్కువకాని తక్కువకాని కాదని రూఢీగా చెప్పుచున్నారు. దీనికి విరుద్ధంగా, పిలాతు ఎదుట యేసు ఒక ప్రత్యేకమైన సమస్యను గూర్చి విచారింపబడుటకు నిలువబడెను. కయపయు, ఆయనతో నడపబడుచున్న మహాసభ యొక్క నాయకులు ఆయనకు వ్యతిరేకముగా ఆరోపణలు చేసి పాపముచేసెను. మరియు పిలాతు ఒక అమాయకునికి మరణ శిక్ష విధించుట ద్వారా పాపముచేయుటకు సిద్ధపడుచుండెను. యేసు, "నన్ను నీకు అప్పగించిన వానికి ఎక్కువ పాపము కలదు అనెను" (యోహాను 19:11, మార్కు 3:22-30 చూడుము). యేసు యొక్క తీర్పు, ఆయన ఆదికాండ కథ బాగాములో చేసిన దానికి విరుద్ధముగా యుండెను.

యూదా మరియు తామారు యొక్క కథ, ద్వంద్వ ప్రమాణములు ఉపయోగించకూడదని హెచ్చరిస్తుంది. పురాతన కనాను సంఘమునకు, ఒక గుర్తుగా యూదా నిలిచెను. అతడు గొర్రల సమూహమును, బొచ్చు కత్తిరించుటకు పనివారిని కలిగియుండెను. మరోవైపు, తామారు ఏవిదమైన ఆస్తి, స్థితి, అధికారము, చట్ట పరమైన సహాయము కాని లేని స్త్రీ. ఎప్పుడైతే యూదా, కుమారుడైన షేలాకు అవిశ్వాసము చూపించి, తామారు గర్భము దాల్చిందని తెలుసుకొనెనో, ఆమెను చంపడానికి సిద్ధపడెను. తండ్రి ఎవరని విచారణ గూర్చి కాని, లేక, అతనికి వేసే శిక్షను గూర్చి కాని చెప్పబడలేదు. అయినా తామారు గర్భవతి కావడానికి తన ప్రమేయము వుందని ప్రజలకు తెలిసినప్పుడు, శిక్షించాలానే ఆలోచనే రద్దు చేయబడింది. ఈ పరిస్థితిలో ఒక ద్వంద్వ అన్వయించడమైనది. తనతో వ్యభిచారము చేసిన మనుష్యుని కంటే ఒక స్త్రీగా తామారు కఠిన తీర్పును పొందినది.

యేసును గూర్చి చేసిన వర్ణనలలో కూడా ద్వంద్వ ప్రమాణాలు కనుగొనబడ్డాయి. ఒక స్త్రీ వ్యభిచారము చేస్తూ పట్టుబడిన సమయములో యేసు కూడా ఇలాంటి సమస్యను ఎదుర్కొనాడు (యోహాను 8:3-11). ఆమె తప్పుచేసెనని అనుమానము లేకపోవడముతో, పరిసయ్యులు ఆమెను రాళ్లతో కొట్టి చంపవలెనని తలంచారు. యూదా నాయకులు, ఆ మనుష్యుడు ఎక్కడవఉన్నాడు? ఒక మనుష్యుని పంపి, ఈ స్త్రీని లోపరచుకొని, వ్యభిచారములో పట్టుబడేలాచేసి, దానిని యేసు మీద ప్రయోగిస్తున్నారా? అనే ప్రశ్నలను వారు పట్టించుకోలేదు. అయినా వారు, ఆ విషయములో మౌనముగా ఉన్నారు; ధర్మశాస్త్రం ప్రకారము ఈమెను ఎమిచేయ్యవలెనని యేసును అడుగుచున్నారు. ఆ మనుష్యుడు స్వతంత్రముగా వెల్లిపోయాడు. ఈమె ఏదైతే

చేసిందో అది పాపమే గాని, యేసు ఆమెను ఖండించలేదు. ఈ పరిస్థితిలో ద్వంద్వ ప్రమాణములు పనిచేస్తున్నాయని యేసుకు తెలుసు. ఎవరైతే ధర్మశాస్త్రం ప్రకారము ఆమెను చంపాలని సిద్ధపడ్డారో, అదే ధర్మశాస్త్రం చెప్పినట్లు తప్పుచేసిన ఆ మనుష్యునికి కూడా మరణ శిక్ష విధించాలానే నిజాన్ని వారు పట్టించుకొనలేదు (ద్వితీ. 22:22). కపటమైన యూదా నాయకులతో యేసు “మీలో పాపములేనివాడు మొట్టమొదట ఆమె మీద రాయి వెయ్యవచ్చునని” చెప్పెను (యోహాను 8:7). వారి పాపములకు వారే దోషులుగా ఒప్పింపబడి, అందరూ అక్కడనుంచి వెళ్లిపోయెను, యేసు మరియు ఆ స్త్రీ మిగిలెను, ప్రభువు ఖండించలేదు, ఆమె అప్పటికే తగినంత ఖండించబడి, సిగ్గుపరచపడి ఉండెను. ఆయన ఆమెతో దయతో “నీవు వెళ్లి ఇక పాపము చేయకుము” అని చెప్పెను (యోహాను 8:11).

*ముగింపు.* దేవుడు ఈ కథలో తెరవెనక ఉండి నడిపుస్తున్నాడు. తన నిబంధన జనులలో ఒకరి వేషధారణను, ఒక అన్యజనురాలైన, తామారుతో బహిర్గతము చేసెను. యూదా అతని సహోదరులు యోసేపు మరియు కుటుంబసభ్యులతో ఐగుప్తులో రాజీ పడకముందు, వినయం, పాపము చెయ్యకుండా విశ్వాసము కలిగియుండడం, కృప మరియు క్షమాపణను నేర్చుకొనవలసిన అవసరం ఉంది. దేవుని ప్రజల యొక్క భవిష్యత్తు ప్రమాదములో ఉంది. రాజరిక వంశమైన ఇశ్రాయేలీయులలో, తామారు ఒక పూర్వీకురాలిగా జీవించగలదా? దేవుడు ఎన్నుకున్న కుటుంబములో, యూదా దేవుని సేవించే నిజమైన నాయకునిగా మారగలడా? ఏదేమైనా దానికి సమాధానం “అవును” అనే వినబడుతుంది. దేవుడు ఆయన సంకల్పము చొప్పున, మంచి నుండి మరియు చెడు నుండి తన ప్రజలకు సమస్త మేలుకలుగునట్లు చేయగల సమర్థుడు (రోమా. 8:28). యూదా మరియు తామారు మధ్య జరిగిన అనైతిక చర్య వల్ల పెరెసు మరియు జెరహు అను కవలలు కలిగిరి (38:29, 30). పెరెసు నుండి బోయజు, రూతు భర్త వచ్చెను; రాజైన దావీదు మరియు తుదకు యేసు క్రీస్తు, లోకరక్షకుడు వచ్చెను (రూతు 4:18–22, మత్తయి 1:1–17 చూడుము).

---

సూచనలు

[1]Gordon J. Wenham, *Genesis 16—50*, Word Biblical Commentary, vol. 2 (Dallas: Word Books, 1994), 366. [2]ఈ హెబ్రీ పేరు యొక్క ఉచ్చారణ కాలక్రమేనా మారినట్లుంది, మరియు మరియు మార్పిడి హల్లు א (*aleph*) దానికి జతచేయబడినది. (Dale W. Manor, “Chezib [Place],” in *The Anchor Bible Dictionary*, ed. David Noel Freedman [New York: Doubleday, 1992], 1:904.) [3]“Er” అను పేరు (עֵר, *ʿEr*) మరియు “చెడ్డ”/”దుష్ట” (רַע, *raʿ*) అను పదములు స్థానము మార్పిడి చెందినప్పటికీ ఒకే రకమైన రెండు హల్లులను ఉపయోగిస్తాయి. “Er erred” అనే అనువాదమును

ఉపయోగించుట ద్వారా Wenham ఈ పదముల అటను పట్టుకున్నాడు (Wenham, 366). [4]వారి పాపముల నిమిత్తం దేవుడు హతమార్చిన ఇతరులు ఎవరనగా: నాదాబు మరియు అబీహు (లేవీ. 10:1–3), మోషేపై తిరుగుబాటు చేసినవారు (సంఖ్యా. 16:31–35), ఉజ్జా (2 Sam. 6:6, 7), మరియు అననీయ మరియు సప్పీరా (అపొ. 5:1–11). [5]"Levirate" అను పదము లాటిన్ పదమైన *levir* నుండి వెలువడెను, మరియు "భర్త సోదరుడు" (అనగా, "మరిది") అని దీని అర్థం. יָבָם (*yabam*) దీనికి హెబ్రీ సమాంతర పదము. [6]రూతు గ్రంథము సూచించునట్లు, కొన్ని సార్లు ఈ నియమము మరిదికి వేరుగా దగ్గర బంధువుకు కూడా వర్తిస్తుంది (రూతు 1:5; 3:12; 4:5, 10). [7]Sకనాను దేశములో పండుగ సమయాలలో పవిత్ర వ్యభిచారం అనేక సంవత్సరాల పాటు కొనసాగింది (హోషేయ 4:13, 14; 9:1, 2). [8]Theophile J. Meek, trans., "The Middle Assyrian Laws," in *Ancient Near Eastern Texts: Relating to the Old Testament*, 3d ed., ed. James B. Pritchard (Princeton, N.J.: Princeton University Press, 1969), 183 (no. A40). [9]బెతుయేలు (నాహోరు కుమారుడు) కుమార్తెయైన రిబ్కా వాయువ్య మెసొపొతమియకు చెందినది. ఆమె కనానుకు ప్రవేశించి ఇస్సాకు తమ యొద్దకు వచ్చుట చూసి ముఖముకు ముసుగు కప్పుకొంది. వినయమునకు సూచనగా ఆమె ముసుగు వేసుకుంది (24:65). [10]Victor P. Hamilton, *The Book of Genesis: Chapters 18–50*, The New International Commentary on the Old Testament (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1995), 442–43.

[11]Meek, 184 (no. A43). [12]Ibid., 182 (no. A33); Albrecht Goetze, trans., "The Hittite Laws," in *Ancient Near Eastern Texts*, 196 (no. 2.193). [13]ఇలాంటి మరొక సన్నివేశములో, మోషే యొక్క తరువాతి ధర్మశాస్త్రము ప్రధానం చేయబడిన సమయంలో వ్యభిచారమునకు రాళ్లతో కొట్టి చంపుటను శిక్షగా నియమించింది (ద్వితీ. 22:23, 24). దీనికి భిన్నంగా, కాల్చి చంపుట చాలా భయంకరమైనది. తనను మరియు తన తండ్రిని అపవిత్రపరచి వ్యభిచారిణి అయ్యింది కాబట్టి ఇది యాజకుని కుమార్తెలకు నియమించబడిన శిక్ష (లేవీ. 21:9). [14]ఆధునిక సమాజంలోని అనేక గృహాలలో పిల్లలకు తల్లి మరియు తండ్రి యొక్క పాత్రను పోషించు తల్లిదండ్రులలో ఒకరు మాత్రమే ఉంటున్నారు. ఇది చాలా కష్టమైనది మరియు అనేక సార్లు పిల్లలకు మరియు తరువాత తరమువారికి ఘోరమైన పరిణామాలను తెస్తుంది.